# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 75 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 14-6-2025 | వెల : .రూ. 5.00




## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు

- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



# హృదయ విదారకం

## ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోడీ

- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సీఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమానాశ్రయంలో అధికారులతో సమీక్ష
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

**అహ్మదాబాద్ జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్

-మిగతా 2 లో



## తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..!

ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు

**హైదరాబాద్**
రాష్ట్రంలో నైరుతి రుతు పవనాలు మళ్లీ చురుకుగా మారాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్న సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ఈ నెల 14న నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్,

-మిగతా 2 లో

## ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

### విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన



- హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు
- పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
- అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్

**హైదరాబాద్,జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు

-మిగతా 2 లో



## సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా

- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరమార్శించిన ప్రధాని మోడీ

**అహ్మదాబాద్ జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడంతో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో

-మిగతా 2 లో



## అహ్మదాబాద్ ప్రమాదంలో బ్లాక్‌బాక్స్ లభ్యం

- దర్యాప్తులో కీలకం కానున్న డేటా

**అహ్మదాబాద్,**
అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానానికి సంబంధించి అత్యంత కీలకమైన బ్లాక్ బాక్స్ లభ్యమైంది. భవన శిథిలాల నుంచి దీన్ని స్వాధీనం చేసుకున్నట్లు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో వెల్లడించింది. ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి

-మిగతా2 లో



## ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రైతుభరోసా ఆగదు

- రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి
- కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది
- ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మంత్రి

-మిగతా 2 లో


## ఇరాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్



- అణు స్థావరాలే లక్ష్యంగా 200కుపైగా ఫైటర్‌జెట్స్‌తో దాడి
- ఆర్మీ చీఫ్ బాఘేరీ, రెవెల్యూషనరీ గార్డ్ చీఫ్ హొస్సేన్ సలామీ హతం
- పలువురు అణుశాస్త్రవేత్తలు మృతి
- ఇది ఆపరేషన్ రైజింగ్ లయన్

**దుబాయ్,**
పశ్చిమాసియా మళ్లీ భగ్గుమంది. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధంతో ఇప్పటికే ఈ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, తాజాగా ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం మొదలైంది. ఇరాన్ అణుస్థావరాలు లక్ష్యంగా శుక్రవారం ఉదయం ఇజ్రాయెల్ భీకర దాడులకు

-మిగతా 2 లో



## 9 ఏళ్లక్రితం కేసు కొట్టేయండి

- 20 కి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,**
తొమ్మిదేళ్ల క్రితం గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. తొమ్మిదేళ్ల క్రితం గోపన్‌పల్లిలోని

-మిగతా 2 లో

## కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసు జారీ..

### లై డిటెక్టర్ టెస్ట్‌కు సీఎం సిద్ధమా? కేటీఆర్ సవాల్



- ఏసీబీ నోటీసులపై రేవంత్‌కు కేటీఆర్ సవాల్
- చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు వస్తా
- ఓటుకు నోటు కేసుకు పదేండ్లు పూర్తయినయ్
- పరిపాలన చేతగాక రేవంత్‌రెడ్డి నాటకాలు
- ఇకనైనా కుటిల ప్రయత్నాలు మానుకో: కేటీఆర్

**హైదరాబాద్, జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫార్ములా-ఈ రేస్ కేసులో పదే పదే నోటీసుల డ్రామాలు ఆపి, లై డిటెక్టర్ టెస్ట్‌కు వచ్చే దమ్ము ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉన్నదా? అని బీఆర్‌ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈనెల 16 (సోమవారం)న విచారణకు రావాలని ఏసీబీ ద్వారా నోటీసులు పంపడంపై కేటీఆర్

-మిగతా 2 లో

# హృదయ విదారకం

(మొదటి పేజీ తరువాయి)

సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు.

# ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు- కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు- బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

# సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా

(మొదటి పేజీ తరువాయి)

పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు- ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటు-లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## కేటీఆర్‌కు మరోసారి

# ఏసీబీ నోటీసు జారీ..

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం ఎక్స్ వేదికగా స్పందించిన అనంతరం ప్రకటన విడుదల చేశారు. ఫార్ములా-ఈ రేస్ కోసం హెచ్‌ఎండీఏ ఖాతా నుంచి పంపిన రూ.44 కోట్లు ఇప్పటికీ ఆ సంస్థ అకౌంట్‌లోనే ఉన్నాయని స్పష్టంచేశారు. వాటిని వెనకి తెప్పించడం చేతకాని సీఎం మరోసారి ఏసీబీ ద్వారా తనకు నోటీసులు పంపారని విమర్శించారు. హైదరాబాద్ నగరానికి, తెలంగాణకు ఎంతో పేరు తెచ్చిన ఫార్ములా-ఈ రేస్‌ను అర్ధాంతరంగా రాజకీయ దురుద్దేశంతో రద్దు చేసి ఆ సంస్థ వద్ద ఉన్న రూ.44 కోట్ల ప్రజాధనాన్ని వెనకి తెచ్చే ప్రయత్నాన్ని ఉద్దేశపూర్వకంగా పకనపెట్టారని మండిపడ్డారు. నోటీసుల పేరుతో ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకునేందుకు కుట్ర చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

### చట్టాన్ని గౌరవించే పౌరుడిగా వస్తా..

తనకు ఎన్నిసార్లు నోటీసులిచ్చినా, విచారణ పేరుతో



సాగదీసినా ఫార్ములా ఈ అంశం సంపూర్ణ పారదర్శకంగా జరిగిందని, ఈ విషయం అందరికీ తెలుసునని కేటీఆర్ తెలిపారు. తాజాగా మరోసారి ఇదే అంశంలో ఏసీబీ తనకు నోటీసులిచ్చిందని తెలిపిన కేటీఆర్, చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరై అన్ని విధాలుగా సహకరిస్తానని స్పష్టంచేశారు.

### లైవ్‌లో.. లై డిటెక్టర్‌కు సిద్ధమా?

పదేండ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రేవంత్‌రెడ్డి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని, ఆ కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉన్నదన్ని కేటీఆర్ గుర్తుచేశారు. 'ఇద్దరిపైనా ఏసీబీ కేసులున్నయి.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదురొనే దమ్ము, ధైర్యం రేవంత్‌రెడ్డికి ఉన్నదా?' అని కేటీఆర్ సవాలు విసిరారు. 'లై డిటెక్టర్ టెస్టుకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా రేవంత్ రెడ్డీ' అని ప్రశ్నించారు. 'ఓవైపు మీ దివాలాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ముఖ్యమంత్రి అసమర్థతను చాటుకుంటున్న తరుణంలో.. విచారణల కోసం ప్రజాధనాన్ని వృథా చేయడం మానుకొని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం కావాలి' అని సవాల్ చేశారు.

## తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..!

(మొదటి పేజీ తరువాయి)

నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో అక్కడకక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 15న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో, 16, 17 తేదీల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో, 18న ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు కురిసే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

### అహ్మదాబాద్ ప్రమాదంలో

## బ్లాక్‌బాక్స్ లభ్యం

(మొదటి పేజీ తరువాయి)

చెందిన 40 మంది సిబ్బంది పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు- తెలిపింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటివరకు తెలియలేదు. విమానంలో కీలకంగా ఉండే బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని విశ్లేషిస్తే ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునే వీలు కలుగుతుంది. ప్రతి కమర్షియల్ విమానంలో రెండు బాక్స్‌లు ఉంటాయి. అందులో ఒకటి ఫ్లైట్ డేటాను రికార్డ్ చేయగా.. మరొకటి కాక్‌పిట్ వాయిస్ రికార్డుకు ఉపయోగపడుతుంది. విమానాలకు ఏదైనా ముప్పు వాటిల్లినప్పుడు, అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ 'మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ ఓ సందేశాన్ని పంపుతారు. వీటితోపాటు పైలట్-కోపైలట్‌ల సంభాషణలన్నీ డీఎఫ్‌డీఆర్‌లో రికార్డవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే బ్లాక్‌బాక్స్‌గా వ్యవహరిస్తారని ఏఏఐబీ తెలిపింది.

## 9 ఏళ్లక్రితం కేసు కొట్టేయండి

(మొదటి పేజీ తరువాయి)

వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ- గదిని జేసీబీతో కూల్చివేశారని, కులం పేరుతో దూషించారని రేవంత్‌రెడ్డితో పాటు- ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మణ్‌పై పెద్ది రాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పట్లో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై పెద్దిరాజుకు నోటీ-సులు జారీ చేసిన హైకోర్టు.. తదుపరి విచారణను ఈనెల 20కి వాయిదా వేసింది.

### ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా

## రైతుభరోసా ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు- రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తుచేశారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని మంత్రి చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు.

## ఇరాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలువురు ఉన్నత సైనిక అధికారులు, శాస్త్రవేత్తలు మరణించగా, ఇరాన్ అణు, క్షిపణి స్థావరాలు ధ్వంసమైనట్టు తెలిసింది. ఇరాక్‌తో 1980లో జరిగిన భీకర యుద్ధం తరువాత తిరిగి ఆ స్థాయిలో దాడులను ఎదుర్కోవడం ఇరాన్‌కు ఇదే మొదటిసారి. ఈ దాడుల్లో ఇరాన్ సాయుధ దళాల ప్రధాన అధికారి జనరల్ మొహమ్మద్ బాఘేరి, రెవెల్యూషనరీ గార్డ్స్ జనరల్ హొస్సేన్ సలామీ, ఖండాంతర క్షిపణి కార్యక్రమం అధికారి జనరల్ అమీర్ అలీ హాజీజాదే, పలువురు శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారులు మృతి చెందారు. ఇరాన్ సైతం వెంటనే ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్‌పైకి వందకుపైగా డ్రోన్‌లను ప్రయోగించింది. ఇజ్రాయెల్‌కు 'తీవ్రమైన శిక్ష' తప్పదు అని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ హెచ్చరించారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులను పలు దేశాలు ఖండించాయి. వెంటనే ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఉభయ దేశాలు ప్రయత్నించాలని ప్రపంచ నాయకులు పిలుపునిచ్చారు. ఇరాన్ అణు కార్యక్రమంపై అట్టుడుకుతున్న అమెరికా, ఇజ్రాయెల్‌లు ఎప్పటినుంచి దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నాయి. పశ్చిమాసియా ప్రమాదకరంగా మారవచ్చని వ్యాఖ్యానించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సైనిక కుటుంబాలను, దౌత్య సిబ్బందిని తరలించేందుకు ప్రయత్నిస్తున్నట్టు గురువారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇరాన్ అణు కార్యక్రమాన్ని అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు.

### టార్గెట్లు ఛిన్నాభిన్నం

దాదాపు 200 యుద్ధ విమానాలు ఇరాన్‌లోని 100కుపైగా లక్ష్యాలపై దాడులు చేశాయని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఇక ఇరాన్‌లోనే తమ స్థావరాన్ని ఏర్పాటుచేసుకున్న ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ అక్కడి నుంచే టెహ్రాన్‌కు సమీపంలోని మిస్సైల్ లాంచర్లపై దాడులు చేసినట్టు తెలిపింది. అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగల ఆయుధాలను, వాహనాలపైనుంచి దాడులు చేసే వ్యవస్థను సెంట్రల్ ఇరాన్‌కు ఇంతకుముందే రహస్యంగా తరలించామని తెలిపింది. ఇక్కడి నుంచే ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థపై దాడి చేశామని పేర్కొంది.

## 2025 జూన్ 14, శనివారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
పంచమి: జూన్ 13 మధ్యాహ్నం 10:59 - జూన్ 14 మధ్యాహ్నం 10:56
శష్ఠి: జూన్ 14 మధ్యాహ్నం 10:56 - జూన్ 15 మధ్యాహ్నం 10:53
నక్షత్రం
ఉత్తరాషాఢ: జూన్ 14 ఉదయం 1:55 -జూన్ 15 మధ్యాహ్నం 1:55
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:46
సూర్యాస్తమయం: సాయంత్రం 6:47
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: సాయంత్రం సుమారు 1:52 (14 జూన్)
చంద్రాస్తమయం: రాత్రి సుమారు 2:30 (15 జూన్)
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:08 -4:56 AM
అభిజిత్ ముహూర్తం: 11:50AM - 12:42 PM
అమృతకాలం: రాత్రి 7:20 PM - 8:58 PM
అశుభ సమయాలు
రాహుకాలం: 3:30 PM - 5:07 PM
యమగండం: 10:38 AM - 12:16 PM
గులిక కాలం: 1:54PM - 3:31 PM
దుర్ముహూర్తం: మధ్యాహ్నం 12:20 PM - 1:12 PM , సాయంత్రం 3:03 PM - 3:55PM
వర్జ్యం: రాత్రి 7:20 PM - 8:58 PM

# కాగితంలోనే మిగిలిన ఇందిరమ్మ ఇండ్లు





కడ్తాల్, జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కడ్తాల్ మండలంలోని సరికొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల అందజేత విషయంలో జరిగిన వివాదాలు చర్చనీయాంశంగా మారాయి. టీఆర్ఎస్ పార్టీ నేత కంబాల పరమేష్ ఈ వ్యవహారం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామాన్ని సందర్శించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లను అందించాలి అనే లక్ష్యంతో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, పలుమార్లు లిస్టులు మార్పులకు గురవడం,అప్లికేషన్ సంఖ్య తగ్గించడం వంటి విషయాలు గ్రామస్తులను ఆందోళనకు గురిచేశాయి. తొలుత 950 అప్లికేషన్లు స్వీకరించిన ప్రభుత్వం, అవన్నీ అర్హులంటూ ప్రకటించలేదు. 450కి తగ్గించి, ఆపై 280, 208, చివరికి 60 మంది లబ్ధిదారుల జాబితాను రూపొందించింది. అయితే, ఫైనల్ లిస్టులో 21 మంది మాత్రమే ఉంటారని ప్రభుత్వం ప్రకటించడంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి,ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా మంజూరు చేయాలని టీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు దృష్టి పెట్టి కొత్త హామీలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోంది అని టీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఇదే సందర్భంలో పేదలకు ముందుగా నిధులు అందించి, ప్రాథమిక నిర్మాణం పూర్తయ్యేందుకు సహాయం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నూతన శక్తి కేంద్ర ప్రముఖ్ (ఇంచార్జ్)ల నియామకం.

గజ్వేల్, జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ మరియు మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మరియు బిజెపి జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్ అదేశాల మేరకు బిజెపి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ నూతన శక్తి కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రముఖ్ (ఇన్చార్జ్) లను మరియు ప్రభారి లను నియమించినట్టు తెలిపారు.


భారతీయ జనతాపార్టీ
గజ్వేల్ నియోజకవర్గం, సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం
దేవులపల్లి మనోహర్ యాదవ్
బిజెపి అధ్యక్షులు
గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ
సెల్: 9618495422, 9640625422
ఇ.నెం. 1-50/1, ముట్రాజ్‌పల్లి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్, జిల్లా సిద్దిపేట, తెలంగాణ - 502278.
ఇ-మెయిల్ : manoharyadav254@gmail.com
తేది. 13-06-2025
భారతీయ జనతా పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ శక్తికేంద్రాల ఇంచార్జులు మరియు ప్రభారిలను ప్రకటించడం జరిగింది

Bharatiya Janata Party Gajwel Muncipal Shaktikendra - Polling Booth
District: Siddipet Assembly: Gajwel Mandal : Gajwel-Pragnapur Muncipal

| Sl.No. | S.No. | Booth Number | Shaktikendra Name | Shaktikendra Pramukh Name & Responsibility | Mobile No. | Shaktikendra Prabhari Name & Responsibility | Mobile No. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 1 | 119 | Kota Maisamma Temple & Shishumandir | 1. Purra Narsimlu Goud | 9885419219 | Waddepally Prasad | 9703737908 |
| 2 | 2 | 120 | | | | | |
| 3 | 3 | 121 | | | | | |
| 4 | 4 | 122 | | 2. Dacharam Mallesh | 9849874163 | | |
| 5 | 5 | 123 | | | | | |
| 6 | 6 | 124 | | | | | |
| 7 | 1 | 125 | Shivaji Chowk Intigreated Market Back Side | 1.Gollapally Kumar | 9949539123 | Maisa Vijay Kumar | 9553300771 |
| 8 | 2 | 128 | | | | | |
| 9 | 3 | 129 | | | | | |
| 10 | 4 | 130 | | 2. Chennoji Akhila | 9951261259 | | |
| 11 | 5 | 131 | | | | | |
| 12 | 1 | 126 | Court Area St. Joseph School | 1. Matam Pramatha Nath | 8919911003 | Konne Rajashekar Reddy | 9030055225 |
| 13 | 2 | 127 | | | | | |
| 14 | 3 | 132 | | | | | |
| 15 | 4 | 133 | | 2. Nethi Srinivas Gupta | 9866132419 | | |
| 16 | 5 | 134 | | | | | |
| 17 | 6 | 135 | | | | | |

BJP Gajwel Town President

ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గజ్వేల్ టౌన్ మరియు అర్ అండ్ అర్ కాలనీతో కలుపుకొని 44 పోలింగ్ బూత్ లను ఎనిమిది నూతన శక్తి కేంద్రాలుగా ఏర్పాటుచేసి వాటికి ప్రముఖ్ (ఇన్చార్జ్)లుగా నియామకం చేయడం జరిగింది. నియామకం అయిన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ వారికి ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల అభివృద్ధి మరియు కేంద్ర ప్రభుత్వ విజయాలపై భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ తీసుకున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ శక్తి కేంద్రం మరియు పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని తెలిపారు.

## షాద్ నగర్ లో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



షాద్ నగర్, జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
షాద్ నగర్ పట్టణంలో పలువురు బాధితులను మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. షాద్ నగర్ పట్టణంలో గత కొన్ని రోజుల క్రితం ద్విచక్ర వాహనముపై ప్రయానిస్తున్న సందర్భంలో రోడ్డు ప్రమాదానికి గురైన ఆంధ్రజ్యోతి విలేకరి సంజయ్, విట్యాల మాజీ ఎంపీటిసి దేవి అన్యనాయక్, రియల్ ఎస్టేట్ షాద్ నగర్ అధ్యక్షుడు రాజు గౌడ్ లను వారి వద్దకు వెళ్లి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని ఆరాతీసి వారికి మనోధైర్యాని కల్పించి వైద్యని యొక్క సూచనలు పాటిస్తూ ఆరోగ్యాని జాగ్రత్తగా చూసుకోవాలనీ మనోధైర్యాని కల్పించారు. అలాగే సిటీ కేబుల్ రాకేష్ తండ్రి అకాల మరణం పట్ల మరియు పట్టణంలోని విజయనగర్ కాలనీలోని చెన్నారెడ్డి తల్లిగారి అకాల మరణం పట్ల వారి ఇంట్టికి వెళ్లి మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారిని పరామర్శించారు. ఎమ్మెల్సి నవీన్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్స్ బీఆర్ఎస్ నాయకులు ఈశ్వర్ రాజు, బిఎస్ సుధీర్, రఘునాథ్ యాదవ్, నరేష్, దినేష్ సాగర్, అజ్జు,అషు భూమ్,సుధీర్, మధు రాజు తదితరులు పరామర్శించారు..

## భద్రకాళి ట్రస్టు బోర్డు మెంబర్ గా మోత్కూరి మయూరి



వరంగల్,జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఓరుగల్లు పురాధీశ్వరి, జగన్మాత శ్రీ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో దేవాలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా ఎంపికైనందుకు చాలా ఆనందంగా ఉంది అని భద్రకాళి ట్రస్టు బోర్డు మెంబర్ మోత్కూరి మయూరి అన్నారు. ఈ సందర్భంగా మోత్కూరి మయూరి మాట్లాడుతూ దేవస్థాన చరిత్రలో హన్మకొండ నుంచి ఒక బ్రాహ్మణ మహిళకు తొలిసారిగా ఈ అవకాశం కల్పించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. చిన్నతనం నుంచి అమ్మవారి సేవలో నిమగ్నమైన నేను వరంగల్ మహానగరంలో నా భర్త మోతుకూరి రామేశ్వర్ రావుతో కలిసి మాదంపతులం పలు ధార్మిక, దైవిక, సామాజిక కార్యక్రమాల్లో నా వంతుగా సేవలందిస్తున్నాను. అమ్మవారి ఆలయ అభివృద్ధికి యథాశక్తి సహకరించడమే కాకుండా నాపై నమ్మకముంచి నిరంతరం నా ఆరాధ్యదైవం భద్రకాళి అమ్మవారి సేవలో తరించేలా నన్ను ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా నియమించిన రాష్ట్ర దేవదాయ శాఖామంత్రి కొండాసురేఖ, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయని రాజేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తూ ధార్మిక చింతన కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా అమ్మవారి ఆలయ అభివృద్ధికి యథాశక్తి కృషిచేస్తానని తెలియజేశారు.

## ఆదర్శంగా నిలిచిన మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ ముదిరాజ్

– విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి ఇచ్చిన మాట ప్రకారం తన పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన మాజీ ఎంపీటీసీ





మంచాల, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో జిల్లా పరిషత్ తెలంగాణ పాఠశాలలో విద్యార్థుల చేరికకు అర్థవంతమైన చర్య చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర విద్య కమిటీ చైర్మన్ ఆకునూరి మురళీ సమక్షంలో, డీఈఓ అధికారి ముందు ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ ముదిరాజ్ తన ఇద్దరు కుమారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి సంకల్పబద్ధతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గిరిధర్ గౌడ్, ప్రిన్సిపాల్ సుప్రియ, ప్రాథమిక హెచ్ఎం మోహన్ గౌడ్, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ నూకం రాజు ముదిరాజ్, ఉప సర్పంచ్ జంగయ్య గౌడ్, పేరెంట్స్ కమిటీ సభ్యులు కంబాల పల్లి భాస్కర్, ఎండి జానీ పాషా, జంగయ్య ముదిరాజ్, మల్లేష్, అడ్వయిజర్ కమిటీ సభ్యులు భూపాల్ సహా తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి లిఉత్కంఠకరమైన మార్గాలనులి సమకూర్చే చర్యగా ఈ కార్యక్రమాన్ని పేర్కొన్నారు. చదువును ప్రోత్సహిస్తూ లిపాఠశాలపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు అభిప్రాయపడ్డారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



మాడుగుల, జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మాడుగుల మండల ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. తొలి అక్షరాలతో విద్యాభ్యాసాన్ని ప్రారంభించిన చిన్నారులు ఉల్లాసంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల అభివృద్ధి అధికారి వేజన్న,సరస్వతీ మాత ఆశీస్సులతో విద్యార్థులు జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మండల విద్యాధికారి సర్దార్ నాయక్,ప్రధానోపాధ్యాయులు జానకిరామ్,ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి,అంగన్వాడీ టీచర్ హైమావతి తదితరులు విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రాథమిక విద్యజీవితానికి అక్షరాభ్యాసం తొలి అడుగు అని తెలిపారు. చిన్నారులు తపనతో చదువుకొని, ఉత్తమ భవిష్యత్తు సాధించాలి అని ఆకాంక్షించారు.

## కరీంనగర్ సిపిఐ జిల్లా కార్యాలయంలో కూనమనేనికి ఘన స్వాగతం



కరీంనగర్, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కరీంనగర్ టౌన్ సిపిఐ జిల్లా కార్యాలయం నాయకుల సందర్శనతో చురుకుదనం సంతరించుకుంది. రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు మరియు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి జిల్లా నాయకుల ఆహ్వానం మేరకు కార్యాలయానికి విచ్చేశారు. నేతల రాకను పురస్కరించుకుని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ సహా జిల్లా నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. పార్టీ సభ్యులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ మార్గదర్శకాలను విస్తృతంగా చర్చించారు.

## వికలాంగులకు ప్రభుత్వ చేయూత

### దరఖాస్తుల ఆహ్వానం



ధర్మపురి, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ప్రభుత్వం వికలాంగులు, దివ్యాంగుల కోసం ట్రైసైకిల్స్, బ్యాటరీ సైకిల్స్, స్కూటీస్, ల్యాప్‌టాప్స్, ట్యాబ్స్, మొబైల్స్ వంటి ఉపకరణాలను అందించనుంది. అర్హులు నిర్దిష్ట సమయంలో ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
దరఖాస్తు తేదీలు: 7-6-2025 నుంచి 18-6-2025 వరకు
మోడ్: ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు

# భలే...భలే..... పిచ్చుకలు!


## యాచారం బస్టాండ్‌లో మట్టి గూడుతో ఆశ్చర్యపరిచిన చిట్టి పక్షులు





యాచారం బస్సు స్టాండ్ లో పిచ్చుక గూడు






**యాచారం, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇప్పటి వరకు గడ్డి, ఆకులు, పశుగ్రాసంతో గూళ్లు కట్టే పిచ్చుకల్ని చూసాం. కానీ యాచారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఈ మధ్య అసాధారణ దృశ్యానికి వేదికైంది. షెడ్డుకు ఓ మూలన కనిపించిన మట్టి గూడు ప్రయాణికుల చూపులు కట్టిపడేసింది. పిచ్చుకలు నోటిమట్టితో మెల్లగా గూడు నిర్మాణంలో తలమునకై ఉండగా, ఓ గూడు పూర్తవగానే మరో గూడు నిర్మాణానికి మట్టి తెచ్చుకుంటూ పక్కాగా పనిలో మునిగిపోయాయి. ఇవికూడా పక్షులేనా? అని ఆశ్చర్యపోయేలా – మట్టి గుడిలోని నిర్మాణ నైపుణ్యం, పిల్లల రక్షణ కోసం వేసిన మినహాయింపులన్నీ – చూస్తే హృదయం తేలిపోతుంది. వర్షం లోపల చొరబడకుండా, గాలి బలంగా బ వా కే లా రాకుండా.... ఎంతో జాగ్రత్తగా పిల్లల కోసం బస్తీలా నిర్మించుకున్నాయి ఆ చిన్న పక్షులు. ఇంత చక్కటి మట్టి గూడు, అదీ బస్టాండ్ లోపల చూడడం ఇదే మొదటిసారి. కదులుతున్న జనాన్ని, ట్రాఫిక్‌ను లెక్కచేయకుండా ఇవి నిర్మాణ పనుల్లో మునిగి ఉండడం నిజంగా అద్భుతం," అంటున్నారు అక్కడే కూర్చున్న ఓ ప్రయాణికుడు. ఈ దృశ్యాన్ని ఆసక్తిగా గమనిస్తున్న ప్రయాణికులు .... "తల్లిదండ్రుల ప్రేమ అంటే ఇది! పిల్లల భద్రత కోసం ఎంత శ్రమిస్తున్నాయో చూడండి. ఈ పిచ్చుకలు మనకెన్ని పాఠాలు చెబుతున్నాయి" అంటూ వ్యాఖ్యానిస్తున్నారు ఈ చిట్టి జీవులు కేవలం గూళ్లు కడుతున్నాయే కాదు.. జీవితంలోని మర్మాన్ని మన కళ్లముందు ఉంచుతున్నాయన్నది అందరి అభిప్రాయం. చిన్న జీవుల నుంచి పెద్ద సత్యాలు తెలుసుకోవాలంటే□ ఓ క్షణం ఆగి ఇలా

# స్వామి వేషంలో మోసాలు





### -ఐదుగురు అరెస్ట్
### -రూ. 15.30 లక్షల నగదు, బంగారం, కార్లు, మొబైళ్ల స్వాధీనం



**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్వామి వేషంలో అమాయక ప్రజలను మాయచేసి మోసాలకు పాల్పడుతున్న ముఠాను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. తమ కుటుంబంలో దుష్టశక్తులు కలవు, పూజలు చేయిస్తే ఆరోగ్యం మెరుగవుతుంది అంటూ నమ్మబలికి లక్షల రూపాయలు దోచుకున్న ఐదుగురు సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 15.30 లక్షల నగదు, ఏడుగులాల బంగారం, మూడు కార్లు, ఏడాది సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. కొత్తపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గజ్జి ప్రవీణ్ అనే యువకుడికి ఇటీవల ఓ వ్యక్తి స్వామిగా పరిచయం అయ్యాడు. ఇంట్లో దోషాలున్నాయంటూ కబుర్లు చెప్పి, బంగారు కడ్డీ తవ్వపెట్టాలని, పెద్ద పూజలు చేయాలని వత్తాసులొచ్చాడు. నమ్మిన ప్రవీణ్ పూజా సామాగ్రి పేరుతో విడతల వారీగా రూ. 15.30 లక్షలు చెల్లించాడు. చుట్టుపక్కల వారు సాయం చేస్తూ ఇచ్చిన డబ్బులతో సహా మొత్తం మొత్తం మోసపోయాడు. పూజలంటూ ఒక గొయ్యి తవ్వించి, అందులో పసుపు, కుంకుమ చల్లి బంగారం ఉందని నమ్మబలికి, ఒక డబ్బాను బంగారంగా చూపి దేవుడి గదిలో పెట్టించాడట. ఇంకా డబ్బులు ఇవ్వాలంటూ, లేదంటే తండ్రిని చంపి పాతిపెడతామంటూ బెదిరింపులకు దిగారు. భయంతో ప్రవీణ్ మరింత డబ్బులు సేకరించి ఇచ్చాడు. ఈ మోసాన్ని భరించలేని ప్రవీణ్ కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ పర్యవేక్షణలో, రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు సాంబమూర్తి, లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఆధునిక టెక్నాలజీ సాయంతో ముఠా సభ్యుల చుట్టూ ఉచ్చు వేసారు. ఈరోజు మధ్యాహ్నం చింతకుంట ఎక్స్‌రోడ్ వద్ద వాహన తనిఖీల్లో మూడు కార్లలో ప్రయాణిస్తున్న ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు మోసాన్ని ఒప్పుకున్నారు. అరెస్టు చేసిన వారిలో ఈర్నాల రాజు (చంద్రగిరి), మిరియాల దుర్గయ్య (అగ్రహారం), పెనుగొండ రాజు, చల్లా అజయ్, ఈర్నాల సతీష్ (చీర్లవంచ గ్రామానికి చెందినవారు) ఉన్నారు. వారి వద్ద నుంచి రూ. 15.30 లక్షల నగదు, 7 తులాల బంగారం, క్రెటా, బాలెనో, తార్ కార్లు, 7 మొబైళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు సాంబమూర్తి, లక్ష్మారెడ్డి, ఇతర సిబ్బందిని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏసీపీ శుభం ప్రకాష్ మాట్లాడుతూ, "వేషాల మీద నమ్మకంతో జీవితాలను సంకటంలో నెట్టు వేయవద్దు. స్వాముల పేరుతో మోసాలకు పాల్పడే వారిని తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వండి" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వైద్యరంగంలో గౌరవనీయ వ్యక్తి డాక్టర్ భూంరెడ్డి

### -బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..



**కరీంనగర్, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ టౌన్ ప్రముఖ వైద్య నిపుణులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ భూంరెడ్డి అకాల మరణం బాధాకరమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రోజున కరీంనగర్ బిజెపి శ్రేణులతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి డాక్టర్ భూంరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్య రంగంలో భూంరెడ్డి పేరు తెలియని వాళ్ళు ఉండరని, . వైద్య రంగంలో గౌరవనీయ వ్యక్తి డాక్టర్ భూంరెడ్డి అని కొనియాడారు. కరీంనగర్ లో మొట్ట మొదటి ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించారన్నారు. స్వతహాగా సర్జన్ అయిన డాక్టర్ భూంరెడ్డి తన దగ్గరకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించే వారిని తెలిపారు. దాతృత్వంతో నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించి , వారి మన్నలను పొందిన మహానుభావుడు డాక్టర్ భూంరెడ్డి అని కొనియాడారు. డాక్టర్ భూంరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# మంత్రి అడ్లూరిని కలిసిన మాజీ ఎంపీ రవీంద్ర నాయక్




**హైదరాబాద్,జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాజీ ఎంపీ, గిరిజన శాఖ మాజీ మంత్రి రవీంద్ర నాయక్ శుక్రవారం గిరిజన సంఘాల ప్రతినిధులతో కలిసి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల మంత్రి పదవిని చేపట్టిన సందర్భంగా ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సామాజిక అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడంతో పాటు, గిరిజన సంక్షేమానికి సంబంధించి ప్రాధాన్య సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి అడ్లూరి వారు వినయపూర్వకంగా స్పందించడంతోపాటు, గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్టు సమాచారం.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు మెడికల్ కిట్లు



సుద్దకల్ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు



వెల్దండ మండల కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు

**కల్వకుర్తి,జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని సుద్దకల్ గ్రామంలో, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, కాశన్న, ఆంజనేయులు, చంద్రశేఖర్, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెల్దండ మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఆర్థిక సాయంతో వెల్దండ మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సిద్ధ గొని రమేష్ , పూరి రమేష్ గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్,చల్ల మధుసూదన్ రెడ్డి సిద్ధగోని రమేష్ , పూరి రమేష్, జంగిలి ప్రవీణ్, దార ప్రభాకర్, జోగు రవికుమార్, ఈదులపల్లి జగన్, కలకొండ ముగ్గలయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# భూభారతిచట్టం ద్వారా
# రైతులకు మేలు యాదయ్య

- రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం
-మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య
- కాంగ్రెస్ తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ చట్టం 2025 తో రైతులకు మేలు




**మహేశ్వరం,జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండలం లో భూభారతి రెవెన్యూ చట్టం సదస్సు కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ తాసిల్దార్ నవత ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మహేశ్వరం నియోజకవర్గంమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ మహేశ్వరం (పోరండ్ల గ్రామం): మరియు రావిరాల గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి రెవెన్యూ చట్టం 2025 తీసుకువచ్చిందని, ఇందులో భాగంగానే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలియజేశారు. మహేశ్వరం మండలం పోరండ్ల గ్రామం లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఈ సందర్భంగా అధికారులు పూర్తి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందని. చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూముల సమస్యలు ఉదాహరణకు పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణంలో తప్పుగా నమోదు కావడం లాంటి సమస్యలతో పాటు మరెన్నో పరిష్కరించేందుకు నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భూమి సంబంధిత సమస్యల ఆర్జీలను తీసుకుని అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని . రెవిన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సభ్యులు మదిలాపురం పాండు పోరండ్ల గ్రామ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు,బుడుగు రాఘవేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు,తావేటి పాపయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పెంజార్ల యాదయ్య,మహేశ్వరం మండలం ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ,సర్వగంటి రాజు పంచాయతి సెక్రటరీ,అల్వాల మల్లేష్ ఇంద్రము కమిటీ మెంబర్,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది, డిప్యూటీ తాసిల్దార్ నవత, ఆర్ ఐ స్వర్ణకుమారి, ,తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పిఎంఎస్ఎఫ్ కార్యకర్తల సమావేశం



**మహేశ్వరం,జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వర మండల కేంద్రంలో రఘుపతి కాంప్లెక్స్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ . అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలం ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణం జెండా గజ్జల నిర్మాణం పూర్తిచేయడం జులై 7న ఎమ్మార్పీఎస్31 ఆవిర్భావ దినోత్సవాల వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే మన ఉద్యమానికి సహకరించిన గ్రామాల్లో ఉన్న అన్ని కుల పెద్దలను,పార్టీల కతీతంగా ఆహ్వానించి సత్కరించడం చేయాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ,మాజీ అధ్యక్షులు జంగన్న మాదిగ ,శేఖర్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ,మండల ఉపాధ్యక్షులు మల్లేష్ మాదిగ,ఎర్ర రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అమాయక హిందువులపై బనాయించిన అక్రమ కేసులను ఖండిస్తున్నాం

- శ్రీరాములు అందెల
-బాధిత కుటుంబాలకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది
- శ్రీరాములు అందెల



**రాజేంద్రనగర్,జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని లక్ష్మీగూడా ప్రాంతంలో బక్రీద్ మరుసటి రోజు ఆదివారం నాడు రాత్రి సమయంలో గోమాత కళేబరాలను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని అడ్డుకున్న సంఘటనకు సంబంధించి, మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి లో నివసిస్తున్న అమాయక హిందువులపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి, వారిని చంచలగూడ జైలుకు రిమాండ్‌కు పంపిన నేపథ్యంలో ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు , జల్ పల్లి గ్రామంలో బాధితుల కుటుంబాలను పరామర్శించేందుకు నివాసానికి వెళ్లి అరెస్ట్ అయిన హిందూ యువకుల కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యాన్ని అందించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, న్యాయపరమైన సహాయంతోపాటు భారతీయ జనతా పార్టీ వెంట నిలుస్తుందని హామీ ఇచ్చారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుని వత్తిడి చర్యలు కొనసాగితే, కాషాయ దళం మౌనంగా ఉండదని, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని పోలీస్ శాఖను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మనోజ్, బిజెపి సీనియర్ నాయకులు గొరిగే మల్లేష్, శాంత కుమార్, నర్సింగ్ గౌడ్, సంతోష్, గొరిగే శ్రీకాంత్, శివ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, షేర్ సింగ్, హరికృష్ణ, శివ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తాం.

-ఎం ఈ ఓ గోపాల్ రావు.

**మంచిర్యాల జిల్లా, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని భీమారం మండల విద్యాధికారి ఎంవిఎన్. గోపాల్ రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు కలిపిస్తున్నామని అన్నారు. పిల్లలకు ఉచిత విద్యతో పాటు బుక్స్, యూనిఫామ్స్ అందిస్తామని తెలియజేశారు. విద్యతోపాటు ఉదయము రాగిజావ , పౌష్టికాహార మధ్యాహ్న భోజనం వసతులు కల్పిస్తామని తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఈ సందర్భంగా కోరారు.

## టీటీడీ వారి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జానంపేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు



**ఫరూక్ నగర్, జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డిజిల్లా ఫరూక్ నగర్ మండలం జానంపేట ఆంజనేయ స్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి హిందూ ధర్మప్రచార పరిషత్ మహబూబ్ నగర్ ఇంచార్జ్ రామాచారి ఆధ్వర్యంలో నాలుగు రోజుల కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించారు. నాలుగు రోజుల పాటు రామాయణం మహాభారతం భగవత్గీత కుంకుమార్చన కార్యక్రమం మరియు ఉపన్యాసం మరియు జానంపేట ఆంజనేయస్వామి భజనమండలి మరియు బ్రహ్మంగారి భజనమండలి వారిచే భజన కీర్తనలు నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో స్త్రీలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కానుగు అంతయ్య, నక్క నర్సింహులు, నర్సింహ అయ్యగారు మరియు జంగం మల్లేశ్ , భూషం శ్రీను, గుళ్లపల్లి జగన్ , భూషం శ్రీను , కొండే గోపాల్, నందిగామ శ్రీను, వీరాచారి, జుట్టు బాలరాజ్, చెట్ల జంగయ్య తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కల్వకుర్తిలో వైఆర్ఎం కళాశాలకు కొత్త శకం



**కల్వకుర్తి, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో వైఆర్ఎం జూనియర్ & డిగ్రీ కళాశాల నూతన యాజమాన్యంతో ప్రారంభమైంది. 25 ఏళ్ల విద్యా అనుభవం కలిగిన సదానందం గౌడ్ ప్రిన్సిపాల్‌గా ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాజేందర్,లెక్చరర్స్ శాలువాతో సన్మానిస్తూ,కొత్త విద్యా ప్రయాణానికి శుభాకాంక్షలు తెలిపారు. తక్కువ ఫీజుతో జేఈఈ, ఐఐటీ, నీట్ ఫౌండేషన్ సహా ఐబిపీఎస్, ట్యాలీ, స్కిల్ డెవలప్‌మెంట్‌లిలి కోర్సులను కల్వకుర్తిలోనే అందించేందుకు కృషి చేస్తానని సదానందం గౌడ్ తెలిపారు.

## మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు దేశంలో మేకిన్ ఇండియా స్వచ్ఛభారత్

-11 సంవత్సరాల మోడీ ప్రభుత్వంలో సంకల్పంతో సహకార మహేశ్వర మండల శాఖ కార్యశాల
-మహేశ్వరంమండల్ అధ్యక్షుడు టి యదీష్ ఆధ్వర్యంలో కార్యశాల



**మహేశ్వరం,జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మహేశ్వరం మండల అధ్యక్షులు టి యాదిష్ అధ్యక్షతన మండల కార్యశాల 13 జూన్ 25 శుక్రవారం రోజున పెద్దపులి నాగారం గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కన్వీనర్ బిజెపి మండల మహేశ్వరం ఇంచార్జ్ బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ... భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి అయినందున దేశంలో మేకింగ్ ఇండియా స్వచ్ఛభారత్ రైతులకు పేదలకు గ్రామపంచాయతీ లకు నిధులు అందించడమే కాకుండా మన భారతదేశాన్ని ప్రపంచ అగ్రదేశాలలోనే జిడిపి 11వ స్థానం నుంచి 4వ స్థానానికి తేవడం జరిగింది మరో రెండు మూడు సంవత్సరాలలో అగ్రరాజంగా మన భారతదేశం అంటూ రైతులకు ఎరువులు ఈ కార్యక్రమంలో భాగంగా.. ముక్క నరసింహ రెడ్డి,రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, పాపయ్య గౌడ్,బిజేకెఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే జంగయ్య యాదవ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం సుదర్శన్ రెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతయ్య గౌడ్,బిజెపి చేవెళ్ల సహా కన్వీనర్ యాదయ్య గౌడ్,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాధవాచారి,బిజెపి జిల్లా కౌసిల్ నెంబర్ కుండే వెంకటేష్,బీజేవైఎం పార్లమెంట్ కన్వీనర్ కుండే కుమార్లు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఇది ప్రజా ప్రభుత్వం

**వనపర్తి,జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ప్రజల అవసరాలను సకాలంలో సమకూరుస్తున్న ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా,క్రీడా రంగాలను బలోపేతం చేసేందుకు, గ్రామాలలో మౌళిక వసతుల కలపన పై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా విద్యా కమిషన్ ను ఏర్పాటు చేసి,ప్రణాళికా బద్దంగా ముందుకెళ్తూ పాఠశాలల పునః ప్రారంభం రోజు కన్నా ముందే పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు,నోటబుక్కులు,ఏకరూప దుస్తులు చేరిపోవడం,పాఠశాలల ప్రారంభంరోజే విద్యార్థులకు అందజేయడం ఇందుకు నిదర్శనం అన్నారు.

శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పెబ్బేరు,శ్రీరంగాపురం మండలాలలో పర్యటించారు. శ్రీరంగాపురం మండలంలోని శేరుపల్లి గ్రామంలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీభవనంనుప్రారంభించి,అయ్యవారిప



ల్లిగ్రామంలోనిర్వహించిన బడిబాట,అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న ఏకరూప దుస్తువులను నోట్ బుక్కులను,పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారులిబి అయ్యవారిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణపనులకు భూమి పూజ చేశారు. పెబ్బేరు,శ్రీరంగపురం మండలాలలోని ఈర్లదిన్నె, బునియాదిపూర్, సూగూరు, యాపర్ల గ్రామాల్లో పర్యటించి నూతన పంచాయతీ భవనాలకు అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, యాపర్ల రాంరెడ్డి, పెబ్బేరు మండల యూత్ అధ్యక్షులు రాజేష్, వనపర్తి మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, మధుసూదన్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు, నాయకులు రంజిత్ కుమార్, వెంకట్ రాములు, శ్రీహరి రాజు, యుగేందర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ కురుమూర్తి, గంధం రాజశేఖర్, వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ పాలసీకి ఇంత జాప్యమా?

**-వెంటనే ప్రకటించి అర్హులందరికీ వెంటనే కార్డులివ్వాలి**
**-డబ్ల్యూజేఐ జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్**
**- జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలుస్తాం**
**-పాత చట్టాలను సవరించాలి**

**హైదరాబాద్, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలంగాణలో జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇచ్చే విధివిధానాలను వెంటనే ప్రకటించి , అర్హులైన అందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్ , ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు



రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలపై ప్రధాని మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ఉంటేనే సమాజంలో వారిపట్ల గౌరవం పెరుగుతుందన్నారు. వారు దేశహితం కోసమే పని చేయాలని సూచించారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) దేశంలోని 16 రాష్ట్రాల్లో పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, దేశంలోని అన్ని రాష్ట్రాలలో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్ కు అనుబంధంగా పని చేస్తున్నామని, త్వరలో నేపాల్ కు కూడా విస్తరించబోతున్నట్లు వెల్లడించారు.

**నేడు విద్యా సదస్సు, పాత్రికేయులకు పురస్కారాలు**

జాతీయ విద్యావిధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

# ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్

**-రెవెన్యూ సెక్రటరీగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి లోకేష్...**
**-అభినందించిన డిసిఏ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి...**



**హైదరాబాద్, జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారి నవీన్ మిత్తల్, రెవెన్యూ శాఖ సెక్రెటరీగా (ఎఫ్ఏసి) ఐఏఎస్ అధికారి లోకేష్ కుమార్ డీఎస్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎనర్జీ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిత్తల్, రెవెన్యూ శాఖ సెక్రెటరీ మరియు సీసీఎల్ఏ గా లోకేష్ కుమార్ డిఎస్ ల పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, రామకృష్ణ పాల్గొని మొక్కల కుండీతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీగా పని చేసిన కాలంలో నవీన్ మిట్టల్ వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీగా, సీసీఎల్ఏగా నవీన్ మిత్తల్ పనిచేసిన తన పదవీకాలంలో భూభారతి ని తీసుకురావడం లోను, రెవిన్యూ ఉద్యోగుల పదోన్నతులు, బదిలీలు 317, జిపిఓ అధికారుల నియామకాలు తదితర అంశాలలో చేపట్టడంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్స్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ రమేష్ పాక తదితరులు పాల్గొన్నారు.

# దేశ పురోగతికి అభివృద్ధి బాటలు వేసిన నరేంద్ర మోడీ.



**వెల్దండ,జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వెల్దండ మండల కేంద్రంలో బిజెపి పార్టీ అధ్యక్షులు కురుమిద్దె యాదగిరి అధ్యక్షతన బిజెపి పార్టీ 11 సంవత్సరాల కార్య శాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని,వెల్దండ మండల బిజెపి పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన 'వికసిత్ భారత్ కా అమృత్ కాల్' కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు వెల్దండ మండల ఇన్చార్జ్ బండెల రామచంద్ర రెడ్డి, వెల్దండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కురిమిద యాదగిరి మాట్లాడుతూ. 11 సంవత్సరాలలో ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అద్భుతమైన ఫలితాలు సాధించి అభివృద్ధి పథంలో నడిపించిన వ్యక్తి, ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా నేషనల్ హైవే, రైల్వే, ఎయిర్పోర్ట్స్, నిరుద్యోగ పరిష్కారం, రక్షణ రంగం, ఉత్పత్తులు దేశ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.భారతదేశం 2047 కళ్ళ వికసిద్భారత్ గా పురోగమించడంలో మోడీ ప్రభుత్వము దేశ ప్రజలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి బాటలు వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కల్వకుర్తి సీనియర్ నాయకులు బండల రామచంద్రారెడ్డి,బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు అందోజు శ్రీనివాస్ చారి బిజెపి పార్టీ నాయకులు మాజీ mptc జంగయ్య యాదవ్ సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కెశముని జంగయ్య, శ్రీశైలం ముదిరాజ్,బిజెపి సీనియర్ నాయకుడు శశిధర్ రెడ్డి,బిజెపి మండల కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, శ్రీకాంత్,బిజెపి మండల కార్యవర్గ సభ్యులు వెంకటేష్, బీజేవైఎం మండల కార్యవర్గ సభ్యులు, బిజెపి మండల అన్ని గ్రామాల బూతు అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించిన ఎంపీ వద్దిరాజు



**హైదరాబాద్, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. ఫార్ములా-ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ ను విచారించడం చట్ట వ్యతిరేకమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఫార్ములా - ఈ రేస్ స్టోరీ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని ఎంపీ వద్దిరాజు వివరించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ, కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

# ఘనంగా వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గజ్వేల్, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, రాష్ట్ర మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాళ్లకల్ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు బిఆర్ఎస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం కేక్ కట్ చేసి,నాయకులు, కార్యకర్తలు ఆనందంగా ఉత్సవాన్ని కొనసాగించారు. ఈ వేడుకలో మనోహరాబాద్ మండలం మాజీ ఎంపీపీ పురం రవి,బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, మంచ శ్రీరామ్, నరేష్ ముదిరాజ్, ఉదయ్ రాజన్ గౌడ్, ఆనంద్, లక్ష్మణ్, మాధవ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమం సమూహాన్నీ, సౌహార్దతనీ ప్రతిబింబిస్తూ సాగింది.

# విద్యార్థులకు విద్యాసౌభాగ్యం విద్యార్థులకు అక్షరాభ్యాస

**-కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి**
**- మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫార్ముల పంపిణీ**



**కేశంపేట, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

సమాజ అభివృద్ధికి మూలం విద్యేనని నమ్మే ప్రముఖ ప్రజాప్రతినిధి, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి గారు కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రత్యేక విద్యా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. మరియు విద్యార్థుల శిక్షణా సాధనాలైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, మరియు స్కూల్ యూనిఫార్ములు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహం నింపింది. పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించడంతో, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ 'విద్య ఎవరికి అయినా పునాదని. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు విద్యార్థులు ఎక్కువగా వెనుకబడిన తరగతులకు చెందిన వారని ఆమె అన్నారు.

# దివ్యాంగులకు ఉచితంగా సాయ పరికరాలు

**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

తెలంగాణ రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ, తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థతో కలిసి రాష్ట్రంలోని అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా వివిధ సాయ పరికరాల పంపిణీకి సిద్ధమైంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ పథకం అమలు కానుంది. ఈ తరహా పరికరాల్లో రెట్రోఫిటెడ్ మోటరైజ్డ్ వాహనాలు, బ్యాటరీ వీల్‌చైర్లు, మొబైల్ బిజినెస్ ట్రైసైకిళ్లు, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటోలు, హైబ్రిడ్ అటాచ్మెంట్ వీల్‌చైర్లు, ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్లు, 4G స్మార్ట్‌ఫోన్లు, ట్రైసైకిళ్లు, ఆర్టిఫిషియల్ లింబ్స్, క్రచెస్, వాకింగ్ స్టిక్స్, స్మార్ట్ కేన్స్, బ్రెయిలీ పుస్తకాలు, బ్రెయిలీ కిట్లు, టీచింగ్ -లెర్నింగ్ మెటీరియల్స్, ఎంఆర్ సీ చప్పల్స్ వంటి అవసరమైన పరికరాలు ఉచితంగా అందించనున్నారు. అర్హులైన దివ్యాంగులు జూన్ 7 నుంచి 18 వ తేదీ 2025 లోప అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుతో పాటు అవసరమైన ధ్రువపత్రాలు జత చేయాలి. జిల్లా ఎంపిక కమిటీ వాటిని పరిశీలించి నిబంధనల మేరకు అర్హులను ఎంపిక చేస్తుంది. వివరాలకు కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. అలాగే అర్హతలు, నిబంధనల వివరాల కోసం ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్‌ను సందర్శించాల్సిందిగా సూచించారు.

# ఇళ్లలోకి డ్రైనేజ్ నీళ్లు.. ఫిర్యాదు చేసిన కాలనీవాసులు

-స్పందించిన బీజేపీ నేత యశ్వంత్ ...



**అంబర్పేట్, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అంబర్పేట్ డివిజన్ న్యూ పటేల్ నగర్ లోని డ్రైనేజీ నీళ్లు అంబర్పేట్ న్యూ పటేల్ నగర్ ఇళ్లల్లోకి వచ్చి తాగునీటి సంపుల్లోకి మరియు బోరు బావుల్లోకి వచ్చి మురుగునీటి సమస్య కావడం వలన స్థానికులు ఇబ్బంది పడ్డారు. ఈ మేరకు కాలనీవాసులు అనంత రాములు, తదితరులు బాజాప సీనియర్ నేత యశ్వంత్ దృష్టికి తేవడంతో వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇళ్లలోకి నీళ్లు రాకుండా నీళ్లు రాకుండా రోడ్డు ఎత్తుగా వేయాలని నిర్ణయించి వెంటనే అమల్లోకి వచ్చేలాగా చర్యలు తీసుకున్నారు. అంకెర్ల యశ్వంత్ తీసుకున్న చొరవను కాలనీవాసులు అభినందిస్తున్నారు.

# హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో సరస్వతమ్మకు ఎంపీ వద్దిరాజు పరామర్శ ...



**హైద్రాబాద్, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మంకు చెందిన సుంకర సరస్వతమ్మను హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు. ఎంపీ రవిచంద్ర చిరకాల అభిమాని చిరంజీవి తల్లి సరస్వతమ్మ మోకాలు శస్త్రచికిత్స చేయించుకుని కిమ్స్ ఆస్పత్రిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఎంపీ వద్దిరాజు శుక్రవారం సాయంత్రం ఆస్పత్రికి వెళ్లి సరస్వతమ్మను పరామర్శించి, అందుతున్న వైద్య సేవల గురించి చిరంజీవిని అడిగి తెలుసుకుని, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ




**వంగూర్,జూన్ 13 ( నీలగిరి ఎక్స్ప్రెస్)**
వంగూరు మండల పరిధిలోని డిండి చింతపల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ చేసిన మండల అభివృద్ధి అధికారి బ్రహ్మాచారి, ఎంఈఓ మురళీమోహన్ ఆచారి కాంప్లెక్స్ జిహెచ్ యం సుధారాణి చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 15 మంది బాల బాలికలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా నాయకులు రాంరెడ్డి మాజీ సర్పంచ్ బుజ్జయ్య పాఠశాల హెడ్మాస్టర్ చిన్నయ్య, స్థానిక జిహెచ్ యం లలిత గ్రామ కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు సత్యం, విష్ణుమూర్తి పర్వతాలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుకుల పంపిణీ




**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్ప్రెస్):**
వసవి కపుల్స్ క్లబ్ కరీంనగర్ వనిత విభాగం తరపున నిర్వహించిన సేవా కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం వనిత క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమతి జిల్లా రజిత జగదీష్ గారి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. సమాజ సేవా ధ్యేయంతో ముందుకు సాగుతున్న వసవి కపుల్స్ క్లబ్, విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం ద్వారా విద్యలో వారిని ఉత్సాహపరిచే ప్రయత్నం చేసింది. 100 మంది విద్యార్థులకు నోటుబుకులు అందజేయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆర్.సి. రాధాకిషన్, సెక్రటరీ ఏరి వేణుగోపాలు, జోన్ చైర్మన్ బోడ్ల శ్రవణ్, ఉప్పుల రామేశ్యం, సుద్దాల వెంకటేష్, వంగల రజిత, కౌసల్య, హెచ్.ఎం. పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పశ్చిమ జోన్ సంకల్ప సభ ను విజయవంతం చేయండి..

-బిజెపి పశ్చిమ జోన్ సంకల్ప సభ కన్వీనర్ ఏన్నం ప్రకాష్



**కరీంనగర్, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం- సంకల్ప సాకారం పేరిట చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ పశ్చిమ జోన్ ఆధ్వర్యంలో 14వ తేదీ శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించుచున్న సంకల్ప సభను విజయవంతం చేయాలని సంకల్ప సభ కన్వీనర్ ఎన్నం ప్రకాష్ పిలుపునిచ్చారు. మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన, సేవ, సంక్షేమ కార్యక్రమాలతో , అమృత కాలంగా కొనసాగిందని ఈ సందర్భంగా తెలిపారు. సంకల్ప సభ ఏర్పాట్ల కోసం శుక్రవారం రోజున సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ
ఇట్టి ప్రధాని మోదీ 11 ఏళ్ల కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అందులో భాగంగా చేపట్టిన సంకల్ప సభ శనివారం రోజున కరీంనగర్ లోని వివేకానంద చౌక్ లో ( శివ టాకీస్ దగ్గర) నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి సంకల్ప సభకు పశ్చిమ జోన్ పరిధిలోని బిజెపి రాష్ట్ర, జిల్లా, జోన్ నాయకులు, కార్యకర్తలు, పోలింగ్ బూత్ బాధ్యులు , శక్తి కేంద్ర ప్రముక్ లు , మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ మోర్చా ల బాధ్యులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కో కన్వీనర్ లు రాపర్తి ప్రసాద్, కొండపల్లి సతీష్, శానగొండ శ్రీనివాస్ (వాసు) రెడ్డెడ్డి శ్రీనివాస్ ( బాలు) తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గురయ్యి కాడే ఎద్దులు మృతి



**వంగూర్,జూన్ 13(నీలగిరి ఎక్స్ప్రెస్)**
వంగూరు మండల పరిధిలోని మిట్ట సద గోడు గ్రామానికి చెందిన రైతు జంగేటి మహేష్ ఈరోజు తన వ్యవసాయ పొలం పనుల్లో కాడే ఎద్దులతో గుంటుక కట్టి నిమగ్నమై ఉండగా సాయంత్రం ఉన్నట్టుండి కురిసిన మోస్తారు వర్షానికి కాడెత్తులను అక్కడే చెట్టు కింద కట్టేసి పక్కన ఉన్న తన గుడిసెలోకి వర్షానికి తలదాచు కుంటుండగా, రెప్పపాటుగా చెట్టు మీద పిడుగు పడి కాడే ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. పిడుగుపాటును గమనించిన రైతు తనకండ్ల ఎదుటనే ఎద్దులు మరణించడం. అదేవిధంగా కాడే ఎద్దులు 1,30,000 విలువచేసే ఎద్దులు పిడుగుపాటుకు గురికావడానికి చూసి రైతు విలపిస్తున్న తీరు అందర్నీ కంటతడి పెట్టించాయి. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూసి రైతు ఆదుకోవాలని తోటి రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.


# కన్నపు దొంగల ముఠా గుట్టు రట్టు

-ఇద్దరు అరెస్ట్ - రూ. 4 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం

**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్ప్రెస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన యువకులతో కూడిన కన్నపు దొంగల ముఠా చివరకు పోలీసుల చెరపట్టింది. గంగాధర మండలం వెంకటయ్యపల్లిలోని ఓ ఇంట్లో దొంగతనానికి పాల్పడి లక్షల విలువైన బంగారం, వెండి, నగదు అపహరించిన ఈ ముఠాలో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసి భారీ మొత్తంలో చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. మిగతా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం తెలిపారు. జూన్ 8వ తేదీ మధ్యాహ్నం మూడు నిమిషాలకు వెంకటయ్యపల్లిలోని ఉప్పుగండ్ల గంగారెడ్డి అనే రైతు మంచినీరు తెచ్చేందుకు ఇంటి నుంచి బయలుదేరి సాయంత్రం ఇంటికి తిరిగొచ్చారు. ఇంటి తలుపులు విరగ్గొట్టి లోపలికి చొరబడిన దొంగలు రెండు బీరువాలు ధ్వంసం చేసి రూ. 3.75 లక్షల విలువైన 33 తులాల బంగారు ఆభరణాలు, రూ. 12,500 విలువైన 25 తులాల వెండి, రూ. 25 వేలు నగదు చోరీ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు ఛేదనకు స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేసిన పోలీసులు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, సీసీఎస్, సైబర్ ఫోరెన్సిక్




సాయంతో విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేటకు చెందిన గాజుల హేమంత్ అనే యువకుడు జైలులో పరిచయమైన ఇద్దరు నేరస్తులతో కలిసి ఈ దొంగతనానికి పాల్పడ్డట్టు పోలీసులు గుర్తించారు. హేమంత్ ఓ ప్యాషన్ ప్లస్ మోటార్‌సైకిల్‌పై తన ముఠాతో కలిసి గంగాధర శివారులో తాళం వేసి ఉన్న ఇంటిని కనిపెట్టి, ఇనుపరాడ్డుతో తలుపులు పగులగొట్టి లోపలికి చొరబడి బంగారం, వెండి, నగదును అపహరించారు. అనంతరం సిరిసిల్ల వైపు పరారయ్యారు. దొంగతనం చేసిన ఆభరణాల్లో కొంత భాగాన్ని మానకొండూరుకు చెందిన ఓ వ్యక్తికి తక్కువ ధరకు విక్రయించినట్లు హేమంత్ విచారణలో తెలిపాడు. అదే సమయంలో ఒక గొలుసును ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్‌లో గడపబెట్టి రూ. 64 వేల నగదు తీసుకున్నట్టు వెల్లడించాడు. మిగిలిన సొత్తును ముఠాలోని మరో ఇద్దరితో పంచుకున్నాడన్నది విచారణలో వెల్లడైంది. వివరాల మేరకు పోలీసులు గంగాధర క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీల్లో



హేమంత్‌ను అరెస్ట్ చేశారు. అతని వద్ద ఉన్న సమాచారం ఆధారంగా, కరీంనగర్ బస్టాండ్‌లోని అతని స్నేహితుడు కొమ్ము నవీన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరి వద్ద నుంచి 20 తులాల బంగారు ఆభరణాలు, 25 తులాల వెండి వస్తువులు, చోరీ చేసిన మోటార్ సైకిల్, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో చురుకైన పాత్ర పోషించిన రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, చొప్పదండి సీఐ ప్రదీప్, క్లూస్ టీం ఇన్‌స్పెక్టర్ రాజు, గంగాధర ఎస్సై వంశీకృష్ణ, సీసీఎస్ ఎస్సై నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ సురేంద్రపాల్, కానిస్టేబుళ్లు రవీందర్, అవినాష్, సాయి, ఫోరెన్సిక్ ల్యాబ్ కానిస్టేబుల్ ప్రదీప్‌లను పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

# 11 ఏళ్ల మోడీ సర్కార్ పాలన అమృతకాలం లాంటిది..

-ఎన్నో చారిత్రక, సాహసోపేత నిర్ణయాలతో , విజయాలతో మోదీ ప్రభుత్వ పాలన...
-11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం... సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలి..
-బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్



**కరీంనగర్, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
2014 నుండి నేటి వరకు 11 ఏళ్లు కొనసాగిన మోడీ సర్కార్ పాలన అమృతకాలం లాంటిదని, ఇన్నేళ్లలో ప్రధాని మోదీ దేశానికి విశ్వఖ్యాతినీ తీసుకువచ్చారని , దేశ దిశా దశ మార్చారని , గత 11 ఏళ్లలో మోడీ సర్కార్ దేశం కోసం ఎన్నో అద్భుతాలు చేపట్టి సాహసోపిత చారిత్రక నిర్ణయాలతో , విజయాలతో మోడీ ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ అన్నారు.. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం - సంకల్ప సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల నిమిత్తం శుక్రవారం రోజున రామడుగు మండల బిజెపి శ్రేణులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నిర్ణయాత్మక నాయకత్వంలో , వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసం తో, ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటుందని తెలిపారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం... సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన వివిధ ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ముఖ్యంగాజూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని, పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేస్తూ , ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసి ఆమోదించారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన మృతులకు సిపిఐ సంతాపం

-మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి.
-సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.

**కరీంనగర్, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అహ్మదాబాద్ లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన ప్రజలందరినీ తీవ్రంగా కలిచివేసిందని,విమాన ప్రమాద ఘటనలో మృతి చెందిన వారందరికీ సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి వైపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుందని,మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్నిఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం AI -171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడం, సిబ్బందితో సహా 242 మందితో ప్రయాణిస్తున్న విమానం, విమానాశ్రయ సమీపంలో ఉన్న వైద్య కళాశాలలోకి దూసుకెళ్లి కూలిపోయిందని, విమానంలో ఉన్న ప్రయాణికులతో పాటు బిల్డింగ్ లో భోజనం చేస్తున్న డాక్టర్లు, వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కూడా చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిందని, సాంకేతిక కారణాలవల్ల ఈ సంఘటన జరిగి ఉండవచ్చని, ఇంత పెద్ద ఘటన జరగడం భారతదేశాన్ని కాకుండా యావత్తు ప్రపంచాన్ని విషాదంలో ముంచిందని, భారత ప్రయాణికులతో పాటు వివిధ దేశాలకు చెందిన ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరమని, విమాన ప్రయాణాలకు ముందు సాంకేతిక కారణాల ను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఈ ఘటనపై సమగ్రమైన దర్యాప్తు జరపాలని, మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని శ్రీనివాస్ కోరారు.

# విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో గొప్పగా బ్రతకాలి

-కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు
-విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం పూర్వజన్మ సుకృతం
-షాద్నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడి కూడా సరిత యాదగిరి యాదవ్

**షాద్ నగర్, జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తులో అంధకారం తొలగిపోతుందని, మంచి చెడుల గురించి విచక్షణ జ్ఞానం పెరుగుతుందని, ఇతరుల పట్ల గౌరవంగా మెలగడం సాధ్యమవుతుందని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని షాద్ నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడి కూడ సరిత యాదగిరి యాదవ్ అన్నారు. షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 22 వ



వార్డు రతన్ కాలనీలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఏర్పాటుచేసిన విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కౌన్సిలర్ నడి కూడా సరిత యాదగిరి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన బాల బాలికలకు నేడు అక్షరాభ్యాసం చేయించడం చాలా సంతోషంగా ఉందని, నా పూర్వజన్మ సుకృతమని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చి, భవిష్యత్తులో గొప్పగా బతకాలని ఆమె ఆకాంక్షించారు. అక్షరాభ్యాస కార్యక్రమం పండుగ వాతావరణంలా జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో, ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు మెరుగయ్యాయని నడికుడ సరిత యాదగిరి యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, అంజు బై టీచర్, సమంత టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**కడ్తాల్, జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కడ్తాల్ మండలం గడ్డమీద తండా కు చెందిన జర్పుల దేవా ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కడ్తాల్ మండల బిఆర్ఎస్ శ్రేణులు డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం దేవా కుటుంబ సభ్యులకు రూ. 5, వేల ఆర్థిక సహాయం అందించి చేయూత అందించారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున దేవా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. వీరి వెంట గడ్డమీద తండా, గాన్గుమర్ల తాండ మాజీ ఉపసర్పంచ్ లు రమణ, పాండు నాయక్, నాయకులు జగన్, సేవ్య నాయక్, బిక్య, లక్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో లోటస్ హాస్పిటల్ ప్రారంభించిన జానా రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి



**మిర్యాలగూడ, జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మిర్యాలగూడ పట్టణంలో లోటస్ హాస్పిటల్ కొత్త అనుబంధంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు సిద్ధమైంది. నేడు జరిగిన ఈ ప్రారంభోత్సవంలో రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా కుందూరు జానారెడ్డి,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తదితరులు హాజరై హాస్పిటల్ సేవలను ప్రజలకు సమర్పించారు.వీరు ఆధునిక వైద్య సదుపాయాలపై తమ అభిప్రాయాలను పంచుకుంటూ లోటస్ హాస్పిటల్ ఆరోగ్యరంగంలో నూతన మైలురాయి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా గణేశ్వరం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం.

**రఘునాథపాలెం జూన్ 13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రఘునాథపాలెం మండల పరిధిలోని గణేశ్వరం పాఠశాలలో ఒకటవ తరగతిలో చేరిన 12 మంది విద్యార్థుల చేత అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఎం సుశీల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే విజయ శ్రీ, పాఠశాల ఉపాధ్యాయులు రఫిక్ పాషా, ఎల్ గోపాలరావు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంఖల్ ప్రైమరీ స్కూల్లో నోట్ బుక్స్ బ్యాగులు పంపిణీ

పంపిణీ చేసిన మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం జనరల్ సెక్రెటరీ శివగల లావణ్య జగన్

**మహేశ్వరం,జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మంకల్ గ్రామంలో.. ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్లో బిఆర్ఎస్పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళ విభాగం జనరల్ సెక్రటరీ శివగల లావణ్య జగన్ విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్కులు మరియు బ్యాగులు పంపిణీ చేసిన అనంతరం చిన్నారులతో అక్షరాలు రాయించడం మరియు తల్లిదండ్రులతో మాట్లాడుతూ



ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ప్రభుత్వం చే నియమించబడ్డ మంచి టీచర్లతో విద్య బోధన అందించడం జరుగుతుంది కాబట్టి మీ పిల్లలని తప్పనిసరి స్కూలుకు పంపాల్సిందిగా శివగల లావణ్య జగన్ తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్లు పాల్గొనడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ శృంగేరి శారద పీఠం శంకరమఠం హెూమంలో పాల్గొన్న సురేఖ భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం,జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ రామకృష్ణ పురం డివిజన్ అల్మాపురి కాలనీ లోని లిశ్రీశ్రీశ్రీ శృంగేరి శారదా పీఠం శంకరమఠం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన హెూమంలో పాల్గొన్న రామకృష్ణ పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి మరియు యువజన నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి ,ధర్మాధికారి శ్రీనివాస్ శర్మ,అర్చకులు సుధాకర్ శర్మ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మంచాల ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం




**మంచాల, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మంచాల ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఉపాధ్యాయులే స్వయంగా నిర్వహించి, భవిష్యత్ చదువును ప్రారంభించేందుకు తొలి అడుగుగా నిలిపారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి రాందాస్,ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి, తుల్జారాం, రుబియానా, అలాగే ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, ఆనంద్ కుమార్, యాదయ్య, సాయికుమార్, దివ్య, సుమలత, వాణి మరియు సి ఆర్ పి గిరీష్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంచాల మాజీ కోఆప్షన్ సభ్యులు అశ్వరావు, బాలరాజ్, విద్యార్థులు, తల్లిదండ్రులు సురేష్, సుధాకర్, గీత, నవ కల, ఆంజనేయులు, లింగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తన అభిమాని ఉపేందర్ తల్లి కొమరమ్మకు ఎంపీ వద్దిరాజు పరామర్శ...



**హైదరాబాద్, జూన్ 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన చిరకాల అభిమాని ఉపేందర్ తల్లి కొమరమ్మను హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు. మహబూబాబాద్ పట్టణంలోని హనుమాన్ బజార్ నివాసి, ఎంపీ రవిచంద్ర చిరకాల అభిమాని ఉపేందర్ తల్లి కొమరమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చేరారు. సమాచారం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం ఆస్పత్రికి వెళ్లి ఆమెను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి ఉపేందర్ ను అడిగి తెలుసుకున్నారు.కొమరమ్మ త్వరితగతిన కోలుకునే విధంగా మరింత మెరుగైన వైద్య సేవలందించాల్సిందిగా ఎంపీ వద్దిరాజు వైద్యులను కోరారు.